తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
23 మే 2026
పేజీలు : 8

ధాన్యం కొనుగోళ్లలో పెద్దపల్లి రికార్డు : కలెక్టర్ కోయ శ్రీహర్ష

- మే 21న ఒక్కరోజే 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 21.05.2026 నాటికి జిల్లాలో 2.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 30,690 మంది రైతుల నుంచి రూ.634.82 కోట్ల విలువైన ధాన్యం సేకరణ
- సీఎంఆర్ బియ్యం సరఫరాలో రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం
- ధాన్యం కొనుగోళ్ల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,మే 22(జనంసాక్షి) :
జిల్లాలో రబీ 2025-26 సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని,మే 21న ఒక్కరోజే 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 1,77,915 ఎకరాల్లో వరి సాగు చేయగా, అందులో దొడ్డు రకం 1,65,461 ఎకరాలు, సన్న రకం 12,454 ఎకరాలు ఉన్నాయని తెలిపారు. మొత్తం 4,06,174 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.జిల్లాలో 311 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ద్వారా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 3,32,500 మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు చేరుకోగా, అందులో 2,67,929 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయిందన్నారు. ఇందులో దొడ్డు రకం 2,67,075 మెట్రిక్ టన్నులు, సన్న రకం 854 మెట్రిక్ టన్నులు ఉన్నాయని పేర్కొన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా రైస్ మిల్లులకు తరలిస్తున్నామని, ఇప్పటివరకు 2,65,824 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించగా, కేంద్రాల్లో కేవలం 2,105 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే నిల్వలో ఉందన్నారు.జిల్లాలో మొత్తం 30,690 మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయగా, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రకారం ధాన్యం విలువ రూ.634.82 కోట్లుగా నమోదైందన్నారు.ఓపీఎంఎస్ డేటా నమోదు ప్రక్రియలో భాగంగా 29,411 మంది రైతులకు సంబంధించిన 2,34,318.320 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు నమోదు చేయబడగా, ఇది

మొత్తం కొనుగోళ్లలో 87 శాతంగా ఉందన్నారు. అలాగే 27,762 మంది రైతులకు సంబంధించిన 2,22,408.560 మెట్రిక్ టన్నుల ధాన్యానికి మిల్లర్ల అంగీకారం నమోదై, దీని విలువ రూ.527.24 కోట్లుగా ఉందన్నారు.ఇప్పటివరకు 26,493 మంది రైతులకు సంబంధించిన 2,13,439.360 మెట్రిక్ టన్నుల ధాన్యానికి రూ.505.70 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయగా, రూ.129.12 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.ధాన్యం తరలింపునకు 580 ట్రక్కులను ఏర్పాటు చేయడంతో పాటు, ఆర్టీఏ అధికారుల సహకారంతో ట్రాక్టర్లను కూడా వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 124 రైస్ మిల్లులు ఓపీఎంఎస్‌లో ట్యాగ్ చేయబడ్డాయని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 88,02,000 గన్నీ బ్యాగులు పంపిణీ చేయగా, గోదాముల్లో అదనంగా 4 లక్షల గన్నీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మే 21న ఒక్కరోజులోనే 15,005 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో రైతుల నుండి భారీ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో 2,97,379 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.689.78 కోట్ల విలువతో కొనుగోలు చేయగా, రైతులకు రూ.114.72 కోట్ల బోనస్ చెల్లించినట్లు పేర్కొన్నారు. అలాగే 2024-25 రబీ సీజన్‌లో 4,01,118 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.925 కోట్ల విలువతో కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 3,54,174 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.845.89 కోట్ల విలువతో కొనుగోలు చేసి, రైతులకు రూ.155.23 కోట్ల బోనస్ చెల్లించినట్లు వెల్లడించారు.సీఎంఆర్ బియ్యం సరఫరాలో కూడా పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో 1,99,592.652 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం సరఫరా చేసి 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే 2024-25 రబీ సీజన్‌లో 2,97,915.128 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం సరఫరా చేసి 94 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 1,12,923.616 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం సరఫరా చేసి 38 శాతం, 2025-26 రబీ సీజన్‌లో 3,179.667 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం సరఫరా చేసి 2 శాతం ప్రగతి నమోదైనట్లు తెలిపారు.

రేక్ పాయింట్ వద్ద కలెక్టర్ కోయ శ్రీహర్ష తనిఖీలు

రాక్ పాయింట్ వద్ద నుంచి యూరియా సప్లై,ధాన్యం అన్‌లోడింగ్, పనులను వేగవంతం చేయాలి

పెద్దపల్లి రైల్వే స్టేషన్ లోని యూరియా రాక్ పాయింట్, పెద్దపల్లి మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మే 22(జనంసాక్షి) :
పెద్దపల్లి లోని రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రాక్ పాయింట్ నుంచి యూరియా సప్లై , స్థానిక వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం అన్‌లోడింగ్, పనులను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి లోని రైల్వే స్టేషన్ వద్దగల యూరియా రాక్ పాయింట్ ను, వ్యవసాయ మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అవసరాలకు తగ్గట్టుగా రాక్ పాయింట్ వద్ద ఉన్న యూరియాను లారీలు, హమాలీ కార్మికులను సమకూర్చుకొని త్వరగా జిల్లా వ్యాప్తంగా సప్లై చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.పెద్దపల్లి మార్కెట్ యార్డుకు రైతులు

తీసుకొస్తున్న ధాన్యం అన్‌లోడింగ్ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే చేపట్టాలని సూచించారు. లారీల కొరత రాకుండా చూసుకోవడంతో పాటు, పనులకు ఆటంకం కలగకుండా తగినంత మంది హమాలీ కార్మికులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

జీడీకే.ఓసీ-5లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశం..

○ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమిష్టి కృషి చేయాలి.. ○ ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్..

గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి సంస్థ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సకాలంలో సాధించడమే ప్రధాన లక్ష్యంగా, సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు రామగుండం ఏరియా-1 పరిధిలోని జీడీకే ఓసి-5 ప్రాజెక్టులో శుక్రవారం అత్యంత ప్రాధాన్యతతో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, అధికారులు, కార్మికులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం డి.లలిత్‌కుమార్ మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ గనులలో సమయపాలన, యంత్రాల సమర్థ వినియోగం,పూర్తి పనిగంటల వినియోగం ద్వారానే నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు.గనిలో పనిచేసే ప్రతి ఉద్యోగి తన బాధ్యతను గుర్తించి, పూర్తి సమయాన్ని ఉత్పత్తి పెంపుపై కేంద్రీకరించాలని పిలుపునిచ్చారు.

ముఖ్యంగా ఓబి (ఓవర్ బర్డెన్) తొలగింపు, బొగ్గు ఉత్పత్తిలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయడానికి అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఉద్యోగులతో ముఖాముఖి-సమస్యలపై స్పందించిన జీఎం..

ఓసి-5 ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ సమీక్ష సమావేశంలో జీఎం ఉద్యోగులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు గనిలో ఎదురవుతున్న పలు సాంకేతిక, నిర్వహణ సంబంధిత సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. యంత్రాల నిర్వహణ (మెయింటెనెన్స్), రిపేర్లు, విడిభాగాల కొరత వంటి అంశాలపై ఉద్యోగులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. యంత్రాలకు సంబంధించిన చిన్నచిన్న లోపాలను సకాలంలో పరిష్కరిస్తే పనిలో అంతరాయం లేకుండా పూర్తి సమయాన్ని ఉత్పత్తి పనులకే వినియోగించగలమని తెలిపారు.

వేసవిలో మూగజీవాల కష్టాలు

ముస్తాబాద్ మే 22 (జనంసాక్షి)
ప్రభుత్వం మూగజీవు లకు ఒక లక్ష్యంతో పథకాలను ప్రవేశ పెడితే, క్షేత్రస్థాయిలో దానిని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ఆ ఆశయానికి తూట్లు పొడుస్తోంది. వేసవి తీవ్రత దృష్ట్యా అడవిలోని మరియు గ్రామాల సమీపంలోని మూగజీవాల దాహార్తి తీర్చడానికి ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు నేడు నిరుపయోగంగా మారాయి. మండలాల్లో ఉన్న గ్రామ పరిసర ప్రాంతాల్లో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి కొళాయిల పరిస్థితి ప్రస్తుతం అత్యంత అధ్వానంగా మారింది. లక్షల రూపా యల వ్యయంతో వీటిని నిర్మించినప్ప టికీ, నిర్వహణను గాలికొదిలేయడంతో ఇవి కేవలం సిమెంట్ కట్టడాలుగానే మిగిలి పోయాయి. దీంతో ఎక్కడ ఒక్క చుక్క నీరు కూడా లేక వెలవెలబోతున్నాయి. మూగ జీవాలు ప్రస్తుతం ఎండలు మండు తుండ టంతో భానుడి ప్రతాపానికి గుంటలు,

వాగులు ఎండిపోయాయి. అడవి నుంచి వచ్చే మూగజీవాలు, మేతకు వెళ్లే పశువులు తాగునీరు దొరక్క అల్లాడిపోతున్నాయి. నీటి కోసం కిలోమీటర్ల మేర వెతుకులాట తప్పడం లేదని పశువుల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోకముందే అధికారులు స్పందిం చాలని స్థానికులు కోరుతున్నారు.నోరు లేని జీవాల దాహార్తిని గుర్తించి, అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి మూగజీవాల కోసం నిర్మించిన వాటర్ ట్యాంకుల్లో నీరు నింపాలని, పలువురు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర కార్మికులకు చారిత్రాత్మక వరం

❍ 1.11 కోట్ల మంది కార్మికులకు కనీస వేతనాల పెంపు.. ❍ ఐఎన్‌టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి

గోదావరిఖని, జనంసాక్షి:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, సంస్థలు, సేవారంగాలలో పనిచేస్తున్న సుమారు 1,11,56,204 మంది కార్మికులకు కనీస వేతనాలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి హర్షం వ్యక్తం చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దాదాపు 12 సంవత్సరాలుగా రాష్ట్రంలో కనీస వేతనాల సమగ్ర సవరణ జరగకపోవడంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి.జనక్‌ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజు నుంచే కార్మికుల కనీస వేతనాల పెంపు కోసం నిరంతర కృషి చేశారని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం,సంబంధిత మంత్రులు,ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి కనీస వేతనాల పెంపు అవసరాన్ని వివరించడంతో పాటు, కార్మికులకు న్యాయం జరిగేలా సమగ్ర నివేదికలు, సూచనలు సమర్పించినట్లు తెలిపారు.డాక్టర్ బి. జనక్ ప్రసాద్ చేసిన కృషి ఫలితంగానే ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.దాదాపు ఐదు దశాబ్దాలుగా కార్మిక ఉద్యమంలో కొనసాగుతున్న నాయకుడిగా డాక్టర్ బి.జనక్‌ప్రసాద్ కార్మికుల సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, కనీస వేతనాల పెంపు అవసరాన్ని మంత్రివర్గ ఉపసంఘానికి పదేపదే వివరించారని తెలిపారు.

దీంతో ఉపసంఘం కార్మికులకు న్యాయం చేసే విధంగా వేతనాల పెంపు నిర్ణయాన్ని తీసుకుని ముఖ్యమంత్రి ఆమోదానికి పంపిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు కనీస వేతనాల్లో ఎటువంటి పెంపు లేకపోయినా, ప్రస్తుత ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుండి కొత్త వేతనాలను అమలు చేయాలని నిర్ణయించడం కార్మిక లోకానికి గొప్ప ఊరటనిచ్చే విషయమని ధర్మపురి పేర్కొన్నారు.ప్రభుత్వం కార్మికులను మూడు జోన్లు, నాలుగు కేటగిరీలుగా విభజిస్తూ కొత్త వేతన వ్యవస్థను అమలు చేయనుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ దాస్, రీజినల్ జనరల్ సెక్రటరీ టైసన్ శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జ్ పోతరబోయిన సమ్మయ్య,నాయకులు తిరుపతి గౌడ్, తాటి రాజయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

జీడీకే.ఓసీ-5లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశం..

సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో తమ వంతు సహకారం అందిస్తామని కార్మికులు జీఎంకు హామీ ఇచ్చారు.దీనిపై స్పందించిన జీఎం, అవసరమైన విడిభాగాలు, సాంకేతిక సదుపాయాలు, పనికి అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటా మని తెలిపారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో పనిచేస్తుందని భరోసా ఇచ్చారు.

సమిష్టి కృషితోనే లక్ష్యాల సాధన..

సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న జీఎం గారు, అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తేనే సంస్థ మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే దిశగా ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని సూచించారు.గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,సింగరేణి అధికారులు ఆంజనేయులు,రామ్మోహన్, రమేష్, రాజన్న, బ్రహ్మాజీరావు,రమేష్, రమేష్, సేఫ్టీ ఆఫీసర్, సీఎంఓఐఎ ప్రతినిధులు పోనగోటి శ్రీనివాస్, పెరుమాండ్ల శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం

నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి..

గోదావరిఖని, జనంసాక్షి:

నేటి తరానికి సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు స్ఫూర్తి దాయకమని రామగుండం నగర మేయర్ అన్నారు.భాగ్యరెడ్డి వర్మ జయంతి పురస్కరించుకొని రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి భాగ్యరెడ్డి వర్మ చేసిన చిరస్మరణీయమైన సేవలను ఎప్పుడూ గుర్తుంచుకొని ఆయనను ఆదర్శంగా తీసుకొని అందరం కలిసి పని చేద్దామని అన్నారు.దళితుల కోసం, ముఖ్యంగా బాలికల చదువు కోసం 26 తెలుగు మీడియం పాఠశాలలను స్థాపించి, సమాజంలో నెలకొన్న అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసి నాటి సమాజంలో ఉన్న జోగిని, దేవదాసి వ్యవస్థలకు వ్యతిరేకంగా ఉద్యమించి, బాల్య వివాహాలు,మద్యపానానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించిన మహనీయుడని అన్నారు. దళితులు ఆది హిందువులు అని ప్రకటించి వారిలో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించడంతో పాటు ఆయన చేసిన నిరంతర కృషి ఫలితంగానే 1931 జనాభా లెక్కల్లో నిజాం ప్రభుత్వం దళితులను 'ఆది హిందువులు'గా నమోదు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి,ఎస్ఇ.గురువీర, కార్పొరేటర్లు కొలని కవిత, ధూళికట్ట సతీష్, చిదురాల నాగరాజు,నాయకులు బొంతల రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, పిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ నగరపాలక, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ రామగుండం అంతటా పరిశుభ్రత సందేశాన్ని వ్యాప్తి చేసిన ప్రభాత్ భేరీ..

గోదావరిఖని, జనంసాక్షి: ఎన్టీపీసీ రామగుండం–తెలంగాణ,టౌన్‌షిప్‌లో నిర్వహించిన ఉత్సాహ భరితమైన ప్రభాత్ భేరీ ద్వారా గొప్ప ఉత్సాహం సామూహిక భాగస్వామ్యంతో స్వచ్ఛతా పక్షోత్సవాన్ని ప్రారంభిం చింది. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని ఆర్ అండ్ టి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి (డిఎంఎస్) అధ్యక్షురాలు రాఖీ సమంతతో కలిసి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి స్ఫూర్తిదాయ కమైన వాతా వరణాన్ని నెలకొల్పింది. పరిశుభ్రత, సుస్థిరత పట్ల సంస్థ నిబద్ధతను పునరుద్ఘా టించింది.ఈ ప్రభాత్ భేరీలో జనరల్ మేనేజర్లు అందరూ, డిఎంఎస్ సీనియర్ సభ్యులు,పెద్ద సంఖ్యలో ఎన్‌టిపిసి ఉద్యోగులు చురుకుగా పాల్గొన్నారు. వీరందరూ పరిశుభ్రత,స్వచ్ఛమైన పర్యావరణం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడానికి ఏకమయ్యారు. టౌన్‌షిప్ అంతటా ప్లకార్డులు పట్టుకుని, స్వచ్ఛత సందేశాన్ని ప్రచారం చేస్తూ నినాదాలు చేశారు, తద్వారా సమాజాన్ని అర్థవంతమైన రీతిలో భాగస్వాములను చేశారు. ఈ కార్యక్రమానికి గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్) బాలికల ఉత్సాహభరితమైన, హృదయపూర్వక భాగస్వామ్యం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వారి శక్తి, క్రమశిక్షణ,నిబద్ధత ర్యాలీకి అద్భుతమైన ఉత్తేజాన్ని అందించాయి. జెమ్ బాలికలు అవగాహన కార్యక్రమాన్ని విస్తృతం చేయడమే కాకుండా, యువతలో బాధ్యతాయుత మైన పౌరసత్వం, నాయకత్వ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచారు. పరిశుభ్రతను ఒక ఉమ్మడి బాధ్యతగా, జీవన విధానంగా నిలబెట్టాలనే ఎన్టీపీసీ రామ గుండం సామూహిక సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ, ఈ ప్రభాత్ ఫేరీ స్వచ్ఛతా పక్షోత్సవ వేడుకలకు విజయవంతంగా నాంది పలికింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

భిక్కనూరు మే 22 (జనంసాక్షి మండల ప్రతినిధి) భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామ శివారులో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది,వివరాల్లోకి వెళ్లితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా నందిగామకు చెందిన వీరబోయిన కార్తీక్ (25) సొంత పనులపై ఇస్సానగర్ వెళ్లి వస్తుండగా పెద్దమల్లారెడ్డి, ఇస్సన్నపల్లి మూలమలుపు దగ్గర ట్రాక్టర్, బైకు ఢీకొన్నట్లు తెలిపారు, ఈప్రమాదంలో కార్తీక్ తలకు గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు,ఈ సమాచారం అందుకున్న భిక్కనూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కామరెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై డి. ఆంజనేయులు తెలిపారు, మృతునికి భార్య, కూతురు,కుమారుడు ఉన్నారు తెలిపారు.

బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు సంధ్యారాణికి సన్మానం..

గోదావరిఖని, జనంసాక్షి:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలుగా నియమితులైన కందుల సంధ్యారాణిని జనగామ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కందుల సంధ్యారాణి ప్రజా సేవలో ఎన్నో సంవత్సరాలుగా విశేష కృషి చేస్తూ ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.ఆమె ఎంపీటీసీగా, ఎంపీపీగా, రెండుసార్లు జెడ్పీటీసీగా ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.జనగామ మండల కమిటి అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడగొండ నరసయ్య, మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేశ్, ఇరుగురాల శివకుమార్–శారద, అంకరి భరత్, బియ్యాల మహేందర్, మీస వికాస్, గుండబోయిన ప్రుద్వీరాజ్, ఆకునూరి రమెష్– తిరుమల, జనగామ సాగర్,కొట్టే నరేష్, గురువయ్య, బుంగ మహేష్, తిరుపతి,తదితరులు మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దపల్లి జిల్లాజెండా పండుగ రాష్ట్ర అబ్జర్వర్గా పొన్నమనేని బాలాజీ రావు నియామకం

సుల్తానాబాద్,మే 22 (జనంసాక్షి) : మే 20 నుండి,జూన్ 20 వరకు నిర్వహించే జెండా పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని కొదురుపాక గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పొ న్నమనేని బాలాజీ రావును పెద్దపల్లి జిల్లా జెండా పండుగ రాష్ట్ర అబ్జర్వర్గా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు.ఈ సందర్భంగా పోన్నమనేని బాలాజీ రావు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పెద్దపల్లి జిల్లా రాష్ట్ర అబ్జర్వర్గా నియామకం చేసినందుకు కల్వకుంట్ల కవితకు బాలాజీ రావు కృతజ్ఞతలు తెలిపారు. జెండా పండుగను ఘనంగా నిర్వహిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు. బాలాజీ రావు రాష్ట్ర అబ్జర్వర్గా నియామకం కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్జీ-1 ఏరియాలో భద్రతా ఏర్పాట్లపై చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సమీక్ష..

గోదావరిఖని, జనంసాక్షి:
ఆర్జీ-1 ఏరియాలో సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు పలు గనులు, స్క్రాప్ యార్డులను సందర్శించి భద్రతా ఏర్పాట్లపై సమీక్ష శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జీడీకే-1వ గని, జీడీకే-2ఏ గని, జీడీకే కోల్‌మైన్ (నం.2, 2ఏ, 5) స్క్రాప్ యార్డ్, మినీ సిహెచ్‌పి కేబుల్ యార్డ్, సెంట్రల్ స్క్రాప్ యార్డ్‌లను తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా స్క్రాప్ యార్డులు, కేబుల్ యార్డుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.అలాగే గనుల పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.ప్రతి స్క్రాప్ యార్డ్, కేబుల్ యార్డ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గనుల వద్ద అధికంగా నిల్వ ఉన్న స్క్రాప్, పాత కేబుళ్లను వెంటనే సెంట్రల్ స్టోర్‌కు తరలించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భద్రతా సిబ్బందికి ప్రత్యేక సూచనలు జారీ చేశారు.పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే విజిల్ వేస్తూ ఇతరులను అప్రమత్తం చేయడంతో పాటుపై అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.

ఈ తనిఖీల్లో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎం.వీరారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అక్బర్‌అలీ, ఇంటెలిజెన్స్ టీం సభ్యుడు ఎం.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజా రామ్ మోహన్ రాయ్ జయంతి వేడుకలు

ముత్తారం మే 22(జనంసాక్షి)
ఆధునిక భారత పితామహుడు, సంఘ సంస్కర్త రాజా రామ్ మోహన్ రాయ్ 254వ జయంతి వేడుకలు తహశీల్దార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి.తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి రాజా రామ్ మోహన్ రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సతీసహగమన దురాచారాన్ని రూపుమాపడం,మహిళా విద్యకు బాటలు వేయడం, బ్రహ్మ సమాజ్ స్థాపన ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావడంలో రామ్ మోహన్ రాయ్ కృషిని కొనియాడారు..రామ్ మోహన్ రాయ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.అని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షఫీ,జూనియర్ అసిస్టెంట్లు త్రిజేయ్,కవిత,జిపివో భాస్కర్,రికార్డ్ అసిస్టెంట్ రాజన్న, సమ్మయ్య, సిబ్బంది తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఎవరు కొయ్యకాలను తగలబెట్టవద్దు

- అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతాం
- రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చొరవ
- నూతన సీసీ కెమెరాల ఏర్పాటు
- గంజాయి, గుడుంబాను ఉపేక్షించేది లేదు
- సుల్తానాబాద్ సిఐ పొన్నమనేని రంజిత్ రావు

సుల్తానాబాద్,మే 22(జనంసాక్షి) :
మండలంలో ఏలాంటి అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిన ఉక్కు పాదంతో అణచివేస్తామని సుల్తానాబాద్ సిఐ పొన్నమనేని రంజిత్ రావు హెచ్చరించారు. శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రైతులు ఎవరు కొయ్యకాలను తగలపెట్టవద్దని కొయ్యకాలను తగలబెట్టి తే భూమిలో సారవంతం తగ్గిపోవడంతో పాటు చుట్టుపక్కల ఉన్న ఇండస్ట్రియల్ తో పాటు పొలాలకు సమీపాన ఉన్న గృహాలకు అదే విధంగా వ్యవసాయ బావిలో ఉన్న మోటార్లు ఇతర ప్రమాదానికి గురవుతాయని తెలిపారు. అనేక సందర్భాలలో వ్యవసాయ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సైతం రైతులకు క్షుణ్ణంగా వివరించి చెబుతున్న రైతులు కొయ్యకాలను తగలబెడుతున్నారని, ఇకముందు కొయ్య కాలు తగలబెట్టవద్దని రైతులను కోరారు. తగలబెడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న మండలం సుల్తానాబాద్ అని రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశాలు ఉంటాయని ప్రజలు గమనించాలని ప్రమాద జోన్లను గుర్తించి నివారణ చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలందరూ విధిగా తమ వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని విలువైన జీవితాన్ని కోల్పోతారని ఉన్నత చదువులు చదువుకుని రాణించాలని సూచించారు.

మండలంలో గుడుంబా ఎట్టి పరిస్థితిలో విక్రయించవద్దని గుడుంబా విక్రయించిన తయారుచేసిన దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని ప్రజలు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాలను ఆధునికరిస్తామన్నారు. గ్రామాలలో ఎవరైనా ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై చంద్రకుమార్ పాల్గొన్నారు.

గంజాయి మత్తు పదార్థాలు సేవించిన విక్రయించిన

కఠిన చర్యలు తప్పవు

- బస్టాండు, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలను డాగ్ స్వాడ్స్ తనిఖీలు
- సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు హెచ్చరిక

సుల్తానాబాద్,మే 22 (జనంసాక్షి) :
సర్కిల్ పరిధిలోని ప్రజలు ఏ ఒక్కరు గంజాయి మత్తు పదార్థాలను సేవించిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని సుల్తానాబాద్ సిఐ పొన్నమనేని రంజిత్ రావు హెచ్చరించారు.శుక్రవారం సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలలో తోపాటు రద్దీగా ఉండే ప్రదేశాలలో నార్కోటిక్ బృందం సుల్తానాబాద్ పోలీసులు సంయుక్తంగా యాంటీ నార్కోటిక్స్ స్నీపర్ డాగ్ స్కాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు ఆకస్మిక నిర్వహించారు. ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించిన అనంతరం సీఐ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గంజాయి మత్తు పదార్థాలు సేవించిన విక్రయించిన రవాణా చేపట్టిన తీవ్ర పరిణామాలు ఉంటాయని వాటిని ఎవరు సేవించవద్దని వాటికి దూరంగా ఉండాలని నిబంధనలు అధికమించి విక్రయించిన సేవించిన వివిధ పరీక్షల ద్వారా వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని ఎట్టి పరిస్థితిలో ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రైస్ మిల్లు ఇటు కాబట్టి యజమానులు విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తమ ఇండస్ట్రియల్ లో పనిచేస్తున్న ప్రతి వ్యక్తి గుర్తింపు కార్డులను విధిగా సేకరించాలని వారి పూర్తి సమాచారం యాజమాన్యం వద్ద ఉండాలని సూచించారు. ఇండస్ట్రియల్ లో పనిచేసే మహిళలు చిన్నపిల్లల ను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మిల్లులు, ఇటుక బట్టి ల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎవరైనా గంజాయి మొక్కలను పెంచితే ఉపేక్షించేది లేదన్నారు. చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలందరూ శాంతియుత వాతావరణానికి సహకరించాలని కోరారు.తనిఖీలలో ఎస్సై చంద్రకుమార్, మూడవ ఎస్సై అశోక్ రెడ్డి,నార్కోటిక్,డాగ్ స్క్వాడ్ బృందం తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిఈఓను సన్మానించిన సింగిల్ విండో అధ్యక్షులు

ఎల్లారెడ్డిపేట, మే 22, (జనంసాక్షి) :
రాజన్నసిరిసిల్ల జిల్లా డిఈఓ జగన్మోహన్‌రెడ్డిని ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి శుక్రవారం సన్మానించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని ఆగ్రహారం గ్రామంలో ఓ పాఠశాల రూమ్ శిథిలావస్థలో ఉండడంతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో సొసైటికి వచ్చిన సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి శాలువ కప్పి సన్మానించారు. ఆయనతోపాటు ఎంఈవో కృష్ణహరి, ఉపాధ్యాయులు కదిర శ్రీనివాస్, ప్రశాంత్‌లు ఉన్నారు.

గుండారం గ్రామంలో ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ వార్షికోత్సవం

ఎల్లారెడ్డిపేట, మే 22, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండలంలోని గుండారం గ్రామంలోని శ్రీ లక్ష్మినరసింహా స్వామి ఆలయ ఐదవ వార్షికోత్సవ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, మార్కెట్ కమిటి డైరెక్టర్ సూడిది రాజేందర్, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, తిమ్మాపూర్ సర్పంచ్ అందే సుభాష్, మాజీ ఏఎంసి చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డిలు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

నవనాథపురం ప్రెస్ క్లబ్ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక

- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సుంకరి గంగ మోహన్
- గౌరవ అధ్యక్షునిగా సాత్ పుతే శ్రీనివాస్

ఆర్మూర్,మే 22 (జనంసాక్షి):
ఆర్మూర్ నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా సుంకరి గంగామోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో శుక్రవారం నవనాథపురం ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరిగాయి. కార్యదర్శిగా మ్యాకల దినేష్, ఉపాధ్యక్షునిగా శికారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా అబ్దుల్ అజీమ్, కోశాధికారిగా తొగర్ల రాజేందర్, గౌరవ అధ్యక్షునిగా సాత్ పుతే శ్రీనివాస్, సలహాదారులుగా మంచిర్యాల నరేందర్, బారడ్ గణేష్, సభ్యులుగా తమ్మె వినోద్, గోజురు మహిపాల్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సుంకరి గంగామోహన్ మాట్లాడుతూ.... తమ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ అధ్యక్షుడు తో పాటు సభ్యులందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు సాగుతనన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తానన్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు.ఎన్నికల అధికారులుగా మంచిర్యాల నరేందర్,సాత్ పుతే శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎలాంటి షరతులు లేకుండా వడ్ల కొనుగోలు చేయాలి

ముత్తారం మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి

ముత్తారం మే 22(జనంసాక్షి)
ముత్తారం మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు అరిగోస పడుతున్నారనీ మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అరిగోస పడుతున్న కూడా అధికారులు,నిర్వాహకులు పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వడ్లు కటింగ్ పెడుతున్నారని ఇప్పుడున్న ప్రభుత్వం ఆరోపిస్తూ చేసిందని అన్నారు.ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో వడ్ల కటింగ్ లు ఎందుకు పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లాలోని ఎమ్మెల్యేలు వడ్ల కటింగ్ లేవని చెప్తూనే ఉన్నారని కానీ రైతుల వద్ద వడ్ల కటింగ్ అలాగే కొనసాగుతున్నాయని అన్నారు. అబద్ధపు మాటలు చెబుతూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. రైతులు రోడ్డెక్కి వడ్లు కొనుగోలు చేయండి మహాప్రభువు అని ఆందోళన చేస్తున్న స్థానిక మంత్రి శ్రీధర్ బాబు ఎందుకు స్పందించడం లేదని ఆరోపించారు. వర్షాకాలం సమీపిస్తున్న కూడా ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లోని వడ్లు అలాగే ఉన్నాయని తగిన చర్యలు చేపట్టి త్వరగా తూకాలు వేయాలని అన్నారు. ఒకవేళ వర్షాల కారణంగా ధాన్యం తడిసి ముద్దయిన మొలకెత్తిన కూడా ఎలాంటి షరతులు లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని లేదంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన ఓ ప్రకటన పేర్కొన్నారు.

తెలంగాణ మోడల్ స్కూల్..

జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సదానందం..

అంతర్గాం, జనంసాక్షి:
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల యాజమాన్యం సూచించింది.విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ tgms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల తేదీలు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం 13 మే 2026,దరఖాస్తుల చివరి తేదీ 25 మే 2026 ఎంపిక ప్రక్రియ. ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల 27 మే 2026 ధ్రువపత్రాల పరిశీలన,ప్రవేశాల ప్రక్రియ 28 మే నుండి 30 మే 2026 వరకు నిర్వహించనున్నామని ప్రిన్సిపాల్ సదానందం తెలిపారు.సీట్ల కేటాయింపు మెరిట్‌తో పాటు ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు అందించే సౌకర్యాలు ఎంపికైన విద్యార్థులకు పలు ప్రత్యేక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య, బాలికలకు హాస్టల్ సౌకర్యం,ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్,ఈఏపీసెట్,నీట్ కోచింగ్, డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు ఆన్‌లైన్ యాక్సెస్,కెరీర్ కౌన్సెలింగ్, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు.పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు,వివిధ సహ పాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం.విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం కోరింది.

కలెక్టర్ ను కలిసిన డీఆర్డీవో

కామారెడ్డి ప్రతినిధి, మే 22 (జనంసాక్షి):
కామారెడ్డి జిల్లా నూతన డీఆర్డీవో దామోదర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించారు.

పశుగ్రాశానికి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తి

100 ఎకరాల్లో మంటల బీభత్సం

ముత్తారం,మే 22(జనంసాక్షి) :
పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి పశుగ్రాశానికి నిప్పంటించడంతో భారీ నష్టం సంభవించిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మొదట చిన్నగా ప్రారంభమైన మంటలు ఎండల తీవ్రత,గాలుల వేగంతో రావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో దాదాపు 100 ఎకరాల వ్యవసాయ భూమికి వ్యాపించాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మంటలు వేగంగా వ్యాపించడంతో పొలాల సమీపంలోని బోరుబావులకు సంబంధించిన వైర్లు,మోటార్లు అగ్నికి ఆహుతయ్యాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడటంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది సంఘటన స్థలం చేరుకొని స్థానికుల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు శ్రమించారు. తీవ్రంగా ప్రయత్నించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో మరింత నష్టం తప్పింది. ఈ ఘటనలో రైతులకు నష్టం వాటిల్లింది.బాధిత రైతులను ప్రభుత్వం గుర్తించి తక్షణమే నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని గ్రామ రైతులు కోరారు. ఘటనపై అధికారులు విచారణ చేపట్టి,పొలానికి నిప్పంటించిన వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

నూతన గ్రౌండ్ ,ఆర్ పి ఎల్ సీసన్ 4 క్రికెట్ పోటీలు ప్రారంభం

మల్లాపూర్, మే22(జనంసాక్షి)
మండలంలోని రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ ఉ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేగుంట క్రీడాకారుల సౌకర్యార్థం నూతన గ్రౌండ్ మరియు ఆర్ పి ఎల్ సీసన్ - 4 క్రికెట్ పోటీలను కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసిసర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉపసర్పంచ్ గనవేనినందిని యాదవ్,రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ ఉ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ఆల్ యూత్ అసోసియేషన్ కార్యవర్గ కమిటీ సభ్యులు ఆర్ పి ఎల్ యాజమాన్య నిర్వాహకులు పాలక వర్గ సభ్యులు, గ్రామ యువకులు క్రీడాకారులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రౌండ్ అభివృద్ధి నిర్మాణానికి, రేగుంట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ ఉస్పోర్ట్స్ క్లబ్ సభ్యులు క్రీడాకారులు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియచేసారు.
ఈ కార్యక్రమంలోవార్డ్ సభ్యులు ఎండీ భసీర్, కలసాని రాజన్న, కత్తి నరేష్,ఎండీ రషీద్ వాయుపుత్ర అధ్యక్షులు బండారి వెంకటేష్ యాదవ్, ఆల్ యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు ఆర్ పి ఎల్ నిర్వాహక సభ్యులు ఏలేటి శేఖర్ రెడ్డి, మోతె రమేష్, దువాక నరేష్, నల్ల వినోద్ వేములవాడ దేవరాజు, భైర రాజ్, ఎనగందుల నవీన్ దురిశెట్టి నాగేంద్ర చారి, నిమ్మల అశోక్, కొక్కెరకుంట సతీష్, బొల్లారపు వినోద్, దండికే వెంకటేష్, నల్ల నాగశేషు,చాంద్ పాషా,ఏనుగు రోహిత్, ఎండీ సల్మాన్,దండుగుల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల మట్టి అక్రమ రవాణాను అడ్డుకోండి!

కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు సీపీఎం మండల కన్వీనర్ శ్రీధర్ వినతి పత్రం

బోయిన్‌పల్లి, 22 (జనం సాక్షి)
చెరువుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్న నిందితులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే రవాణాను నిలిపివేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలం వరదవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బపల్లి చిటుకు చెరువు, అలాగే విలాసాగర్ గ్రామ పెద్ద చెరువుల నుంచి గత వారం రోజులుగా అడ్డుఅదుపు లేకుండా ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్నారని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ ఆరోపించారు.

సమయపాలన లేదు.. నిబంధనలు అసలే లేవు!
మట్టి రవాణాలో కనీస సమయపాలన పాటించకుండా, రాత్రింబవళ్లు పదుల సంఖ్యలో లారీల ద్వారా మట్టిని తరలిస్తూ స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని శ్రీధర్ మండిపడ్డారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా మా చేతుల్లో ఏమీ లేదు అంటూ సమాధానం ఇస్తూ చేతులు దులుపుకున్నారని తెలిపారు.

అధికారుల అండదండలతోనే..?
"ఒకవైపు మట్టి తవ్వకాలకు ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదని చెప్తుంటే.. మరోవైపు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు మాత్రం పర్మిషన్ల పేరిట మట్టిని తరలించడానికి సహకరిస్తున్నారు. అధికారుల తీరు వల్ల స్థానిక రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోంది అని గురజాల శ్రీధర్ అన్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. చెరువుల ఉనికిని కాపాడి, రైతాంగం పక్షాన నిలబడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు,పాల్గొన్నారు.

పద్మానగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు కేటాయించాలి : సిపిఎం

కరీంనగర్ టౌన్, మే 22, (జనంసాక్షి)
కరీంనగర్ చింతకుంట శివారు పద్మానగర్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అర్హులైన పేదలకు కేటాయించాలని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇండ్లను ఆక్రమించి పేదలకు పంచుతామని హెచ్చరించారు.ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, దాదాపు 90 శాతం పూర్తయిన ఈ ఇండ్లు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండిపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని, మందు బాబుల కేంద్రాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటికీ పేదలకు ఇండ్లు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పేదలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో తాళాలు పగలగొట్టి ఇండ్లను పేదలకు పంచే కార్యక్రమాన్ని చేపడతామని గుడికందుల సత్యం స్పష్టం చేశారు.

టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా బత్తుల పరశురాములు

సైదాపూర్ మే 22(జనంసాక్షి)
టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా బత్తుల పరశురాములు నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. అట్టి నియామకం వెంటనే అమలులోకి వస్తుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గొల్ల గూడెం గ్రామానికి చెందిన పరశురాములు గత కొన్నాళ్ళు గా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా ఎస్సి సామాజిక వర్గ అభివృద్ధి కి పాటుపడుతున్నారు. ఆయన సేవలను గుర్తించిన ఎమ్మెల్యే సత్యనారాయణ తనను వైస్ ఛైర్మన్ గా నియమించారు. పరశు రాములు ఎస్సిల అభివృద్ధి కి పార్టీపరంగా నిర్వహించే కార్యక్రమాలతో పాటు ఎస్సి డిపార్ట్మెంట్ చేపట్టబోయే అభివృద్ధి పనులను అట్టడుగు స్థాయి కి చేరవేయనున్నారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ తన పై నమ్మకం తో ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యే సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. తన సూచనలను తూచ తప్పకుండా పాటిస్తూ ఎస్సి ల అభివృద్ధి కి పాటుపడుతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పిన్షన్ లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి సేవలు అందిస్తున్న సర్పంచ్

ముస్తాబాద్ మే 22(జనంసాక్షి)
ముస్తాబాద్ మండలం మోర్రాయిపల్లే గ్రామ సర్పంచ్ మేంగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు వికలాంగులు, వితంతువులు ఇంటికి వెళ్లి ఫోటో కార్యదర్శి తొ పూర్తి వివరాలు స్వీకరిస్తూ పెన్షన్ లబ్ధిదారుల సేవా కార్యక్రమాన్ని పరిశీలించి ఇప్పటివరకు పూర్తి అయినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, కరోబార్ మేంగని శీను ఇంటింటికి వెళ్లి నెట్ నుంచి చేనుత సేవలు అందిస్తున్నారు.

అప్రకటిత విద్యుత్ కోతల నుండి ప్రజలకు కాపాడాలని ఎన్పిడిసిఎల్ డిఈకి టిఆర్ఎస్ వినతి

ఎల్లారెడ్డిపేట, మే 22, (జనంసాక్షి) :
వేసవికాలంలో జిల్లా ప్రజలకు వేడి ఇబ్బందులు ఎదుర్కొంటుండగా అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఎల్లారెడ్డిపేట మండలంలో అధిక విద్యుత్ కోతలు జరుగుతున్నాయని శుక్రవారం రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎన్పిడిసిఎల్ డిఈ అంజయ్యకు టిఆర్ఎస్ జిల్లా నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఎన్పిడిసిఎల్ డిఈ అంజయ్య తప్పకుండా అప్రకటిత కోతలు లేకుండా చేస్తామని, ప్రజలకు విద్యుత్ ఇబ్బందుల లేకుండా చేఏ బాధ్యత మాపై ఉందని ప్రజలకు సేవ చేయడానికి ముందుంటామని డిఈ హామి ఇచ్చారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి జిల్లాలోని పలు మండలాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాత్రి వేళలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో కరెంట్ తీసివేస్తుండడంతో చిన్నపిల్లలు, వృద్ధులు నిద్రలేక ఆరు బయటనే గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సమయపాలన లేకుండా విద్యుత్ కోతలు ఉండడంతో ప్రజలు బేజారవుతున్నారని, తెలంగాణ రక్షణ సేన పార్టీ నుండి విద్యుత్ అధికారుల దృష్టికి, డిఈ అంజయ్యకు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అప్రకటిత కోతలు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. టిఆర్ఎస్ అధినేత కవితక్క ఆదేశాలమేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అధికారులను కలిసి విద్యుత్ సమస్యలపై వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మజీద్, వర్ధ సతీష్ కుమార్, కదిరే భాస్కర్‌గౌడ్, సయ్యద్ జావిద్, ఆంజనేయులు, అశోక్, అంజన్న, దేవరాజులు పాల్గొన్నారు.

సబ్సిడీ పై జీలుగు విత్తనాలు పంపిణీ :పిఎసిఎస్ చైర్మన్ జర నాగిరెడ్డి

పిట్లం మే 22(జనం సాక్షి)
రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు చిన్న కొడపుగల్ పిఎసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి శుక్రవారం తెలిపారు. చిన్న కొడపుగల్ సహకార సంఘం కార్యాలయంలో ఈ వానకాలం సీజన్ కు సంబంధించి సబ్సిడీపై జీలుగు (పచ్చి రొట్టె) విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. చిన్న కొడపుగల్ సహకార సంఘానికి 200 బస్తాలు జీలుగు విత్తనాలు వచ్చినట్లు తెలిపారు. జీలుగు విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, కనీసం రెండున్నర ఎకరాల భూమి కలిగి ఉండాలి అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ సాయినాథ్, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చికోడు గ్రామంలో ప్రైమర్ స్కూల్లో కంప్యూటర్ వితరణ అందజేసిన స్టీట్ ట్రీ కాస్ సిఎంఆర్ సెట్ వారి బృందం

ముస్తాబాద్ మే 22 (జనంసాక్షి)
ముస్తాబాద్ మండల కేంద్రంలోని చికోడు గ్రామం లో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు కంప్యూటర్ వితరణ చేయడం అనేది జరిగింది ఇది సుగంధం రెడ్డి వారి బృందం తరఫున మా పాఠశాలకు కంప్యూటర్లను వితరణ చేయడం జరిగింది ఇంతకుముందు కూడా పాఠశాల పిల్లలకు పై బెల్టులు అందించడం అనేది జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఉపసర్పంచ్ పాలకవర్గం ఇతర రాజకీయ నాయకులు మరియు పిల్లల యొక్క తల్లిదండ్రులు మరియు డోనర్స్ మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ అయినటువంటి కరెడ్ల కొండల్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగినది అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి , ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ , టీచర్స్ బృందం అందరు కూడా హాజరై ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ రంజిత్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి , చికోడు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పు రమేష్, విధంగా ఎఫ్ఐ అధ్యక్షులు గాంతుల మహేష్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి కొప్పు లక్ష్మణ్, పిల్లల తల్లిదండ్రులు తదితరులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు.

వివో ఏ లు నిరవధిక సమ్మె

ముస్తాబాద్ మే 22(జనంసాక్షి)
ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల సమైక్య అవరణలో తెలంగాణ ఐకెపి. జయసి . ముస్తాబాద్ మండల వివో ఏ లు అందరూ కలిసి నిరవధిక సమ్మె చెయ్యడం జరిగింది.ప్రభుత్వం మా సమస్యలను పరిష్కారం చేసేవరకు సమ్మెను కొనసాగిస్తాం అని మండల కార్యదర్శి సుమలత , మండల వివో ఏ నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ.డిమాండ్లు వివో ఏ లకు కనీసం వేతనం 20,000 ఇవ్వాలి. ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చెయ్యాలి.అర్హత కలిగిన వివో ఏ లకు సిసి లుగా పదోన్నతి కల్పించాలి. వివో ఏ సాధారణఆరోగ్య భీమా సౌకర్యం 20లక్షలు కల్పించాలి..ట్యాబ్ నెట్ సౌకర్యం కల్పించాలి..58 జివో ను సవరించాలి. అని ప్రభుత్వన్నీ కోరడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమం లోసుధారాణి, లక్ష్మిబాయి, సరిత,రమ్య,భారతీ,కవిత,మంజుల, లక్ష్మి,స్వాతి, మండల వివో ఏ లు అందరూ సమ్మె లో ఉన్నారు.

టిజిఎన్పీడీసీఎల్ యాప్‌తో వినియోగదారులకు మరింత సులభ సేవలు : ఎస్ఈ రవీందర్

కరీంనగర్ టౌన్, మే 22, (జనంసాక్షి)
వినియోగదారులకు మరింత చేరువవుతూ, సాంకేతిక పరంగా అధునాతన సేవలను అందించేందుకు టిజిఎన్పీడీసీఎల్ ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించినట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ తెలిపారు. ఈ యాప్‌లో మొత్తం 28 ఫీచర్లు అందుబాటులో ఉండి, విద్యుత్ సేవలను మరింత సులభతరం చేస్తున్నాయని పేర్కొన్నారు.యాప్ ద్వారా వినియోగదారులు విద్యుత్ సమస్యలపై నేరుగా ఫిర్యాదులు నమోదు చేయడంతో పాటు, వాటి పరిష్కార స్థితిని కూడా తెలుసుకోవచ్చన్నారు. విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో వేగంగా, సురక్షితంగా చెల్లించడంతో పాటు, గత బిల్లుల వివరాలు, చెల్లింపు చరిత్రను కూడా పరిశీలించే అవకాశం కల్పించినట్లు చెప్పారు.అలాగే విద్యుత్ ప్రమాదాలు లేదా లోపాలను ఉఖూ లొకేషన్, ఫోటోలతో సంబంధిత అధికారులకు పంపించే రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్ ఫీచర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. కొత్త విద్యుత్ కనెక్షన్, పేరు మార్పు, లోడ్ పెంపు లేదా తగ్గింపు వంటి సేవలకు సంబంధించిన పూర్తి సమాచారం కూడా యాప్‌లో అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.హెచ్‌టీఈ వినియోగదారుల కోసం ప్రత్యేక పోర్టల్, ఆన్‌లైన్ ఎస్టిమేట్ మరియు డిమాండ్ నోటీసు చార్జీల చెల్లింపు, మీటర్ రీడింగ్‌పై ఫిర్యాదులు చేసే సౌకర్యం, సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లు వంటి అనేక సేవలు యాప్‌లో పొందుపరచినట్లు తెలిపారు.ఆధార్, మొబైల్ నంబర్ లింక్ చేసుకోవడం ద్వారా ప్రతి నెల బిల్లు సమాచారం నేరుగా మొబైల్‌కు అందుతుందని, డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్ ద్వారా అంచనా బిల్లును తెలుసుకునే అవకాశం ఉందన్నారు. విద్యుత్ పొదుపు సూచనలు, సేఫ్టీ టిప్స్, ఫీడ్‌బ్యాక్ వంటి ఫీచర్లు కూడా వినియోగదారులకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.సమస్యల పరిష్కారం కోసం 24 గంటలు పనిచేసే 1912 టోల్ ఫ్రీ సేవ అందుబాటులో ఉందని తెలిపారు. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్లలో టిజిఎన్పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఈ సేవలను వినియోగించుకోవాలని, సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎస్ఈ రవీందర్ కోరారు.

ఇంటి పైకి దూసుకెళ్లిన లారీ - తప్పిన పెను ప్రమాదం

600 వడ్ల బస్తాల 'బిగ్బంధం': హమాలీల మొండితనం.. ఎండలోనే బాధితుల నరకం! గన్నేరువరం చౌరస్తాలో లారీ ప్రమాదం: 22 గంటలు గడిచినా కదలని వాహనం.. నిలిచిన రవాణా, రోడ్డుపైనే బాధితులు! సర్పంచ్, డిప్యూటీ తాసిల్దార్ చొరవతో బయటకు తీసిన లారీ

గన్నేరువరం, మే 22 (జనంసాక్షి):
అతివేగం, అజాగ్రత్త ఒకరి ఇంటిని ఊబిలోకి నెడితే.. హమాలీల మొండితనం, అధికారుల నిర్లక్ష్యం ఆ కుటుంబాన్ని 22 గంటలుగా నడిరోడ్డుపై ఎండలో మాడ్చుతోంది. గన్నేరువరం మండల కేంద్రంలో జరిగిన లారీ ప్రమాదం స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తోంది.
గురువారం అర్ధరాత్రి 11 గంటల ప్రాంతంలో ఐకేపీ కేంద్రం నుండి 600 వరి ధాన్యం బస్తాల లోడుతో కరీంనగర్ వెళ్తున్న లారీ.. గన్నేరువరం పనగడి చౌరస్తా వద్దకు రాగానే అదుపు తప్పింది. మూలమలుపు వద్ద డ్రైనేజీలోకి దూసుకెళ్లి, స్థానిక నివాసి బుర్ర శ్రీనివాస్ ఇంటిపైకి ఒరిగిపోయింది. అర్ధరాత్రి వేళ వచ్చిన భారీ శబ్దానికి కాలనీవాసులు ఉలిక్కిపడ్డారు. అదృష్టవశాత్తూ లారీ పూర్తిగా ఇల్లుపై పడకపోవడంతో ఇంట్లో నిద్రిస్తున్న వారు ప్రాణాలతో బయటపడ్డారు.ప్రమాదం జరిగి 22 గంటలు గడుస్తున్నా పరిస్థితి ఇంచు కూడా మారలేదు. లారీని బయటకు తీయాలంటే అందులోని 600 వడ్ల బస్తాలను అన్‌లోడ్ చేయాల్సి ఉంది. అయితే, సహాయక చర్యలకు సహకరించాల్సిన హమాలీలు ఇక్కడ రూ. 16,000 ఇస్తేనే బస్తాలు దించుతాం, లేదంటే లేదు అంటూ మొండికేసారు.మేము తీయకుంటే నీకు ఎవ్వరూ తీయరు.. ఇక్కడి నుండి లారీ కదిలేదే లేదు" అంటూ హమాలీలు డ్రైవర్‌ను బెదిరింపు ధోరణిలో డిమాండ్ చేయడంతో పోలీసులు, అధికారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. అంత భారీ సొమ్ము ఇచ్చుకోలేక, ఏం చేయాలో పారిపోలేఖ లారీ డ్రైవర్ తీవ్ర అయోమయంలో మునిగిపోయాడు.ఈ వివాదం కారణంగా ఇల్లు ఏ క్షణంలో కూలిపోతుందోనన్న భయంతో బాధితులు నిన్నటి నుండి ఇల్లు వదిలి, ఈ మండే ఎండలో ఆరుబయటే తలదాచుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం, హమాలీల పట్టుదలపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు గన్నేరువరం టు కరీంనగర్ ప్రధాన రహదారి పూర్తిగా స్తంభించిపోవడంతో ఆర్టీసీ బస్సులు,ఉద్యోగులు నరకం చూస్తున్నారు. హమాలీల మొండి వైఖరి ఇలాగే కొనసాగితే స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగే అవకాశం కనిపిస్తోంది. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకముందే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని లారీని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేశారు.జరిగిన ఘటనపై సర్పంచికి , డిప్యూటీ తాసిల్దార్ కి గ్రామస్తులు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు, డిప్యూటీ తాసిల్దార్ ప్రణీత్ కుమార్ హమాలీలను రప్పించి లారీలో ఉన్న 600 ధాన్యం బస్తాలను వేరే లారీలోకి లోడింగ్ చేపించి. అదే లారీ తో ఇనుప వైర్ తో డ్రైనేజీలో ఇరుక్కుపోయిన లారీని బయటికి తీశారు. దీంతో అక్కడే ఉన్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఇల్లుకు ఎలాంటి నష్టం జరగకపోవడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు..

రాష్ట్ర గౌడ యువజన సంఘం ఉపాధ్యక్షుడికి సన్మానం

ఆర్మూర్,మే 22 (జనంసాక్షి):
ఇటీవల రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కు జిల్లా గౌడ సంఘం,జిల్లా గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు దేగం యాదగౌడ్,ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు రామ గౌడ్, ఆర్మూర్ మండల అధ్యక్షుడు లింగా గౌడ్ హాజరైనారు.ఈ సందర్భంగా గౌడ యువజన సంఘం ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మండలాల వారిగా గౌడన్నలను ఏకం చేస్తూ, బలోపేతం దిశగా అడుగులు వేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి నియమించినప్పటికీ, కల్లుగీత కార్మికులకు, గౌడ్ అన్నలకు న్యాయం చేసేలా నిధులు సమకూర్చాలన్నారు.కల్లు గీత కార్మికులకు పెన్షన్ సదుపాయం,ప్రమాద బీమాను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లా గౌడ సంఘం, మండలాల గౌడ యువజన సంఘం సన్మానించిన వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ యువజన కార్యవర్గం, వివిధ మండలాల యువజన కార్యవర్గం, గౌడ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భూసారాన్ని పెంపొందించేందుకే జీలుగు విత్తనాల పంపిణీ

సిరికొండ మే 22(జనం సాక్షి):
సిరికొండ మండలంలోని సిరికొండ,తుంపల్లి సొసైటీలో రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 మంది రైతులకు 45 రోజుల వ్యవధిలో పెరిగే జీలుగు విత్తనాలను అందజేశారు. ఒక్కో రైతుకు 30 కిలోల బరువున్న జీలుగు విత్తనాల బ్యాగ్‌ను పంపిణీ చేయగా, ఒక్కో బ్యాగ్ ధర రూ.2453గా ఉందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నర్సయ్య మాట్లాడుతూ.. జీలుగు పంటను భూసార పెంపుదలకు ఎంతో ఉపయోగకరంగా రైతులు వినియోగించుకోవాలని సూచించారు. జీలుగు పంటను పొలంలో చల్లి పూత దశలో ఉండగానే నేలలో కలియదున్నడం ద్వారా భూమిలో నత్రజని, కార్బన్ శాతం పెరిగి నేల సారవంతమవుతుందని తెలిపారు. తద్వారా తర్వాత వేసే పంటలకు అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ పద్ధతుల వైపు మొగ్గు చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిరికొండ సొసైటీ చైర్మన్ గంగాధర్, తుంపల్లి సొసైటీ చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ అబ్బాస్, సీఈఓ గిరి, డైరెక్టర్లు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి జిల్లా పరిషత్ పాఠశాల బడిబాట కరపత్రాల విడుదల

ఎడపల్లి, మే 22 (జనంసాక్షి) :
బడి బాట కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరపత్రాలను శుక్రవారం సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఎడపల్లి సహకార సంఘం పోల మల్కారెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు పాఠశాల విశిష్టతను మరియు ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను తెలియచేస్తూ ముద్రించిన కరపత్రాన్ని వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ సర్పంచ్ కందగట్ల రామచందర్, దుబ్బాతాండ సర్పంచ్ పి మంగ్య, సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేములపల్లి రవికుమార్, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, సంజీవ్ కుమార్ ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు ఎస్సై రవికిరణ్

రెండు ద్విచక్ర వాహనాలు , ఒక సెల్ ఫోన్ స్వాధీనం

కథలాపూర్ మే 22 (జనంసాక్షి)
కథలాపూర్ మండలంలోని పోసానిపేట గ్రామంలో చిలుక నాగభూషణం అనునతని యొక్క హోండా షైన్ ద్విచక్ర వాహనం మరియు అదే గ్రామానికి చెందినటువంటి భాస్కర్ రెడ్డి యొక్క సెల్ ఫోన్ ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా, శుక్రవారం రోజున మధ్యాహ్నం మూడు గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉండగా అతనిని ఆపి విచారించగా ఆట్టి వ్యక్తి పేరు వైద్యనాథ్ విష్ణు సోనావానే బ/నీ విష్ణు తీ/నీ పర్భని జిల్లా మహారాష్ట్ర వ్యక్తి అని తెలిపి తాను గత మూడు రోజుల క్రితం పోసానిపేట గ్రామానికి చెందిన ఒక హోండా షైన్ బైక్ ను మరియు ఒక సెల్ ఫోను దొంగలించినానని అదే రోజు ఇక్కడే ఉంటే తనని పట్టుకుంటారేమోనని సిరిసిల్ల లోని వేములవాడలో తిరిగి ఈ రోజున కమ్మర్పల్లి మీదుగా నిజామాబాద్ వెళ్దామని ఉదయం వేములవాడ నుండి బయలుదేరి శుక్రవారం రోజు అందాద మధ్యాహ్నం మూడు గంటల వరకు కథలాపూర్ చేరుకోగా కథలాపూర్ పోలీసు వారు తనను దొంగిలించిన బైక్ తో సహా ఒక మొబైల్ ఫోన్తో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని తాను చేసిన నేరాన్ని ఒప్పుకోగా ఆ వ్యక్తిని మరియు అతని వద్ద ఉన్నటువంటి మొబైల్ ఫోను మరియు బైక్ ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారించగా ఆ వ్యక్తి తన మీద గతంలో కామారెడ్డి మరియు బింగల్ లో మోటర్ సైకిల్ దొంగతనం కింద రెండు కేసులు నమోదయి జైలు కూడా వెళ్లి వచ్చినానని తెలిపి దానితో పాటుగా గత ఆరు నెలల క్రితం కోరుట్లలోని ఒక ఏరియాలో హెచ్ఎఫ్ డీలక్స్ అనే మోటార్ సైకిల్ కూడా దొంగతనం చేసి అదే బైక్ ఇన్ని రోజులు వాడుకొని మూడు రోజుల క్రితం కథలాపూర్ ఊరికి రాగా అట్టి బైక్ పాడైపోవడంతో అట్టి హెచ్ఎఫ్ డీలక్స్ బైక్ ను ఇక్కడే వరద కెనాల్ సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో పడవేసినానని తెలుపి ఆ బైకు ఉంచిన ప్రదేశాన్ని పోలీసు వారికి చూపగా అది దుంపేట గ్రామ శివారులోని వరద కెనాల్ సమీపంలో ఉండగా అట్టి బైక్ ను కూడా పంచనామా నిర్వహించి స్వాధీనపరచుకొని సీజ్ చేసినామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కథలాపూర్ ఎస్సై సి హెచ్. రవి కిరణ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది అయినా ముత్తయ్య, అరుణ్, దినేష్ మరియు శ్రీకాంత్ లను కోరుట్ల సీఐ శ్రీ లక్ష్మీనారాయణ మరియు మెట్పల్లి డి.ఎస్.పి శ్రీ రాములు అభినందించినారు.

పోతిరెడ్డిపల్లి లో తాడిచెట్లు దగ్ధం

ఉపాధిని కోల్పోయిన గీత కార్మికులు

వీణవంక మే 22(జనంసాక్షి)
వీణవంక మండలం లోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి వ్యవసాయ పొలంలో వరి కొయ్య కాలు అంటి పెట్టి వెళ్లారు.ఆ మంటలు వ్యాపిస్తూ గీత కార్మికులు తాడిచెట్లు వృత్తితో జీవనం సాగించే ఉపాధిగా బతికే గీత కార్మికులు చేపూరి శ్రీకాంత్ గౌడ్ కు చెందిన తాడి చెట్లు కాలి బూడిదవడంతో వృత్తినే జీవనోపాధిగా బతికే అతను తాడి చెట్లు కాలిపోవడంతో జీవన ఉపాధి కోల్పోయానని చెట్టును పట్టుకొని ఏడుస్తున్న చేపూరు శ్రీకాంత్ గౌడ్ నా ఉపాధి లేక నేను తాడిచెట్లు కోలిపోయానని వెంటనే గీత కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని గౌడస్తులు కోరారు.

కోటి కుంకుమార్చనలో పాల్గొన్న మేడపాటి

బోధన్, మే 22 (జనంసాక్షి) :
నవీపేట్ మండలంలో ని బినోల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కోటి కుంకుమార్చన సహిత శతచండీ యాగ పూర్ణాహుతి మహోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, బోధన్ నియోజకవర్గ ఇంచార్జి వడ్డీ మోహన్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి సర్పంచ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచంద్రర్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కూరెళ్ల శ్రీధర్, వివిధ మండలాల అధ్యక్షులు సరిన్, గోపికిషన్, మాజీ మండల అధ్యక్షులు కొలిపాక బాలరాజు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

సర్జన్ లేని బాన్సువాడ ఏరియా ఆసుపత్రి

చిన్న చికిత్సలకే ఇతర పట్టణాలకు పరుగులు

బాన్సువాడ మే 22 (జనంసాక్షి)
బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సర్జన్ డాక్టర్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాధారణంగా ఇక్కడే పూర్తయ్యే చిన్న చిన్న శస్త్రచికిత్సలు, చికిత్సల కోసం కూడా పేషెంట్లను నిజామాబాద్, కామారెడ్డి వంటి దూర ప్రాంతాలకు తరలిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ప్రతిరోజూ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు సరైన వైద్యసేవలు అందక తీవ్ర నిరాశకు గురవు తున్నారు. "ప్రభుత్వ ఆసుపత్రి పేరు గొప్పగా ఉన్నా, అవసరమైన స్పెషలిస్ట్ డాక్టర్లు లేకపోవడంతో మాకు ఉపయోగం లేకుండా పోతుంది" అని పేషెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో, ముఖ్యంగా వృద్ధులు, పేద కుటుంబాలు, గర్భిణీలు మరింత ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సరైన చికిత్స అందక ఆలస్యం అవుతుందని, ఇది ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక ప్రజలు, రోగులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే సర్జన్‌తో పాటు అన్ని విభాగాలకు అవసరమైన స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆసుపత్రిలో మౌలిక వసతులు ఉన్నప్పటికీ, వైద్య సిబ్బంది కొరత కారణంగా సేవలు సక్రమంగా అందడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, బాన్సువాడ ఏరియా ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని రకాల రోగాలకు పూర్తి స్థాయి వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గుండంపల్లి మల్లాపూర్ పీ ఆర్ రోడ్డు డిమార్కేషన్ పనులు ప్రారంభం

మల్లాపూర్, మే22(జనంసాక్షి)
గుండంపల్లి – మల్లాపూర్ మధ్యలో పీ ఆర్ రోడ్డుకు సంబంధించిన డిమార్కేషన్ మరియు ఎన్యుమరేషన్ పనులను అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య , పి ఆర్ ఏ ఈ రాఘుసుధ , ఫారెస్ట్ ఆఫీసర్ సాయిరామ్,వీడీసీ పెద్దమనుషులుగంగాధర్, రాజేందర్ , గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.దీనికి సహకరించిన జువ్వాడి నర్సింగారావు, కృష్ణారావు ఉ ఫారెస్ట్ అధికారులకు గుండంపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సింగరేణి పని వేళలు మార్చండి.. కార్మికుల ప్రాణాలు కాపాడండి..

టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి

గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి బొగ్గు గనుల ప్రాంతమంతా ఎండలు తీవ్రంగా ఉన్నందున పని వేళలను తక్షణమే మార్పు చేసి, కార్మికుల ప్రాణాలను కాపాడాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఉత్తర తెలంగాణలో వేడిగాలులు, ఉష్ణోగ్రత అత్యధికంగా ఉన్నందువల్ల ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని ప్రభుత్వమే హెచ్చరికలు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు.బయటి ఉష్ణోగ్రత కంటే సింగరేణి బొగ్గు గనులలో మరో రెండు డిగ్రీల ఉష్ణోగ్రత అధికంగా ఉంటుందని ఆయన వెల్లడించారు. ఓపెన్‌కాస్ట్ గనులలో ఎండ తీవ్రత 50 డిగ్రీల సెంటిగ్రేడ్‌గా వారి యంత్రాలలోను సెన్సార్లు ప్రదర్శిస్తున్నాయని ఆయన వెల్లడించారు. డంపర్లు, షవల్స్, గ్రేడర్, డోజర్, వాటర్ ట్యాంకర్ లాంటి భారీ యంత్రాలలో ఏసీలు పనిచేయటం లేదని పేర్కొన్నారు.

ఉదయం 10 గంటల నుంచి భారీ యంత్రాలలో ఏసీ సౌకర్యం ఉన్నప్పటికీ ఎండవేడికి పనిచేయటమే కష్టంగా ఉందని, అలాంటిది ఏసీలు లేని వాహనాలలో పనులు చేయటం ఎంత ఇబ్బందికరమో అధికారులు ఆలోచించాలని ఆయన కోరారు.ఉత్పత్తికి భంగం కలగకుండా మొదటి షిఫ్టు ఉదయం 6 గంటలకు, రెండవ షిఫ్టు మధ్యాహ్నం నాలుగు గంటలకు ప్రారంభించాలని కోరారు.

పనివేళల మార్పు వలన ఉత్పత్తిపై ఎలాంటి ప్రభావం చూపదని, కార్మికులు ఆరోగ్యంగాను,యంత్రాలు సక్రమంగాను పనిచేస్తాయని పేర్కొన్నారు. కోల్ బెల్ట్ ప్రజాప్రతినిధులు, మరియు మంత్రులు చొరవ చూపి పనివేళల మార్పుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సింగరేణి యాజమాన్యం వాస్తవ స్థితిగతులను గమనించి తక్షణమే పని వేళలను మార్చి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు.

ఇందల్వాయి మండలంలో భారీ చోరీ

7.5 తులాల బంగారం, 26 తులాల వెండి అపహరణ

నిజామాబాద్ జిల్లా (జనంసాక్షి)
ఇందల్వాయి మండలం తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన బొడ్డు పెద్ద రాజన్న, వయస్సు 55 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, మరియు తాటిపాముల శ్రీనివాస్ గౌడ్ ఇంటిలో జరిగిన చోరీ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, ఫిర్యాదుదారు ల ఇంటి గుర్తు తెలియని వ్యక్తులు తలుపు గడియ కత్తిరించి తలుపులు తెరిచి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలు పగులగొట్టి అందులో ఉంచిన బంగారు–7.5 తులల, వెండి ఆభరణాలు–26 తులలు మరియు నగదు దొంగిలించబడినట్లు గుర్తించారు. బొడ్డు పెద్ద రాజన్న మరియు తాటిపాముల శ్రీనివాస్ గౌడ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని అని ఎస్ సందీప్ తెలిపారు.

బాన్సువాడ సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన కో-ఆప్షన్ మెంబర్ సుల్తానా గౌస్

బాన్సువాడ మే 22 (జనంసాక్షి)
కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో నూతనగా ఎన్నుకోబడ్డ మున్సిపల్ కో–ఆప్షన్ మెంబర్ సుల్తానా గౌస్, బాన్సువాడ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తుల శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నీ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.పట్టణంలో శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సేవలు అందించాలని సుల్తానా గౌస్ కోరారు. స్థానిక సమస్యలపై పోలీస్ శాఖతో సమన్వయం అవసరమని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా కలిసి పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా సీఐ తుల శ్రీధర్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, పట్టణంలో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అక్రమ గోవుల రవాణా అడ్డుకోవాలి : బీజేపీ వినతిపత్రం

బాన్సువాడ మే 22 (జనంసాక్షి)
బీర్కూర్ మండలంలో రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ గోవుల రవాణా పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తూ, దానిని కట్టడి చేయాలని బీజేపీ నాయకులు పోలీసులకు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ రాములు గారిని కలిసి బీజేపీ ప్రతినిధులు తమ అభ్యర్థనలు తెలియజేశారు.మండల పరిధి మహారాష్ట్ర సరిహద్దుకు సమీపంలో ఉండటం వల్ల అక్రమ రవాణా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. అందువల్ల మండలానికి ఇరువైపులా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని, అక్రమంగా గోవులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలలో శాంతి భద్రతలు కాపాడటంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలని పోలీసులను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నాగేళ్ల సాయికిరణ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్, మండల ఉపాధ్యక్షులు హనుమాన్లు, సీనియర్ నాయకులు పోంచూ గోండ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మేత్రి సాయిలు, నాయకులు సాయిబాబా, నగేష్, ప్రవీణ్, సత్యనారాయణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఆరోగ్యవంతమైన సమాజం

○బీసీ జేఏసీ చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష ○జై యుగం కప్ క్రికెట్ టోర్నీ విజేత 34వ వార్డు..రన్నరప్ 14వ వార్డు జట్టు

పెద్దపల్లి,మే 22(జనంసాక్షి) :
యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలిస్తూ,నియోజకవర్గ వ్యాప్తంగా జ్యోతిబా పూలే–అంబేద్కర్ జై యుగం కప్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగుతుంది.బీసీ జేఏసీ చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్ పెద్దపల్లి మండలంలోని మదర్ థెరిస్సా కళాశాల మైదానంలో అత్యంత ఉత్సాహంగా జరిగింది.మండల స్థాయి ఫైనల్ మ్యాచ్‌లో 34 మరియు 14 జట్లు హోరాహోరీగా తలపడ్డాయి.మైదానమంతా క్రీడాకారుల కేరింతలు,అభిమానుల కోలాహలంతో సందడిగా మారింది.ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో 34వ వార్డు జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి,విన్నర్స్ షీల్డ్‌తో పాటు రూ.10వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది. రన్నరప్‌గా నిలిచిన 14వ వార్డు జట్టు షీల్డ్ మరియు రూ.5వేల నగదును గెలుచుకుంది.ఈ వేడుకకు జిల్లా బీసీ జేఏసీ చైర్పర్సన్ దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని,అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు నియోజకవర్గం లోని ప్రతి మండలాన్ని కలుపుతూ గత నెల రోజులుగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు ఆదమ్ (బాబీ), శ్రవణ్,అసెంబ్లీ సమన్వయకర్తలు అబ్దుల్ మాలిక్, ఎం.శేఖర్,20వ వార్డు కౌన్సిలర్ రాజేష్,సభ్యులు రాహుల్, హరీష్,ప్రదీప్,ఎ.రాజేందర్,శ్రవణ్, సాగర్, ఫిరోజ్,రెహమాన్, రిజ్వాన్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.